ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
గురువారం ఫిబ్రవరి 29 2024 పేజీలు : 8





## మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

4

- మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను..నెలవల విజయశ్రీ..!!



# 2019 తరువాత ఏం జరిగిందో ... మాకు తెలుసు

5

- 2024లో మళ్లీ ఆ తప్పు చేయం
- ఖచ్చితంగా మిమ్మల్ని గెలిపించుకుంటాం సార్
- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకి హామీ ఇస్తోన్న ప్రజలు
- 49, 16 డివిజన్లలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ
- నారాయణకి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు





నెల్లూరు నగరంలోని 49, 16వ డివిజన్లలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏమి చేయలేదో కూడా ఆయన వారికి వివరించారు.

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)



# మీ ఆశీర్వాదమే.. నాకు కొండంత అండ

5

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్
- నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి
- మీ ఆశీర్వాదమే.. నాకు కొండంత అండ
- అవకాశం ఇస్తే.. వెంకటగిరి నిఅభివృద్ధి చేసి చూపిస్తా
- ప్రచారంలోబుల్లెట్ల దూసుకుపోతున్నడాక్టర్ మస్తాన్ యాదవ్
- రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ
- అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం
- వెంకటగిరి గడ్డపై తేదేపా జెండా ఎగరాలి
- ఇంటింటి ప్రచారంలో మస్తాన్ యాదవ్ కు జనం బ్రహ్మరథం
- వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- మీఅందరి కోసం వస్తున్నా.. ఆశీర్వదించండి
- యువతకు భవితనవుతా... అభివృద్ధికి వారధిగా నిలుస్తా
- మీరే ఒక దళమై, బలమై నా నన్ను నడిపించండి

ప్రజాప్రశ్న
గురువారం 29 ఫిబ్రవరి 2024

# పాశిం సునీల్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

- బుల్లెట్ స్పీడుతో దూసుకుపోతున్న డాక్టర్ పాశిం సునీల్ కుమార్
- అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం
- ఇంటింటి ప్రచారంలో పాశిం సునీల్ కుమార్ కు జనం బ్రహ్మరథం
- బారులుతీరిన ప్రజలు
- పాశిం సునీల్ ప్రసంగానికి ప్రజలు జేజేలు
- పలుమార్లు హర్షధ్వానాలు...
- 'కాబోయే ఎమ్మెల్యే' 'కాబోయే ఎమ్మెల్యే' అంటూ నినాదాలు
- ప్రచారంలో మహిళల హారతులు
- జోరు పెంచిన పాశిం సునీల్



*తెలుగుదేశం పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కుప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. బాబు షూటింగ్ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో నాలుగు వైపులా జనంతో కిక్కిరిసిపోయింది.వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ, ప్రజా వ్యతిరేక నిర్ణయాల గురించి ఆయన మాట్లాడుతుంటే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంతో ఈలలు, కేకలు వేశారు.ఆయన ప్రసంగిస్తుండగా పలుమార్లు జేజేలు పలుకుతూ పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. పాశిం సునీల్ కుమార్ మాటలకు పూర్తి మద్దతు పలుకుతూ చేతులెత్తి తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు.భారీ గజమాలతో మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో ప్రజలు కార్యకర్తలు నాయకులు అభిమానులు ఉప్పొంగిన అభిమానంతో కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు.*

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కుప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన ప్రసంగిస్తుండగా పలుమార్లు జేజేలు పలుకుతూ పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. పాశిం సునీల్ కుమార్ మాటలకు పూర్తి మద్దతు పలుకుతూ చేతులెత్తి తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాశిం సునీల్ కుమార్ కు భారీ గజమాలతో మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో ప్రజలు కార్యకర్తలు నాయకులు అభిమానులు ఉప్పొంగిన అభిమానంతో కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని మెజార్టీతో గెలిపించుకుంటామని గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మాజీ ఎమ్మెల్యే గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు..రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్థ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో చేసిన గూడూరు నియోజకవర్గ అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు.బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్య క్రమంలో గూడూరు



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ దూకుడు పెంచారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ వైసిపి ప్రభుత్వం అవ లంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రజా మద్దతును కూడగడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. బుధవారం పిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి సారథ్యంలో మండల పరిధిలోని ఉడతవారి పాళెం నందు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు అన్నం మునిశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబుషూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం! సునీల్ కుమార్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికి గణహలమాలతో సత్కరించారు. అనంతరం పాశం సునీల్ కు మార్ ఇంటింటికి వెళ్లి జీడిపీ మ్యానిపేస్టులోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో టీడీపీన అండగా నిలిచి మీ ఇంటి బిడ్లగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్ర భుత్వంతో రాష్ట్రం ఎంతో వెనుకబడి పోయిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రాక్షస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలంటే ఉమ్మడి జనసేన, టీడీపీ పార్టీలు అధికారంలోకి రావాలన్నారు. ఆ దిశగా 'పార్టీ నాయకులు, కార్యకర్తలు కప్పుపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ: కులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
గురువారం 29 ఫిబ్రవరి 2024

# బూత్ కన్వీనర్లు తో మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమం


**ముఖ్య అతిథిగా పాల్గొన్నా మేరిగా మురళీధర్**

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో వైకాపా అద్వర్యంలో మేం సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కన్వీనర్లకు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, సర్వేపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ కోడూరు కల్పలత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ మాట్లాడుతూ...వచ్చే ఎన్నికలకు రానున్న 45 రోజులు ఎంతో ముఖ్యమని తెలిపారు.బూత్ కన్వీనర్లు ఇప్పటినుండి పనిచేయాలన్నారు.ప్రస్తుతానికి గంట సేపు పనిచేయాలని,ఆ తరువాత గంటలు పెంచుకుందామన్నారు. ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...అందరం కలిసి కట్టుగా ఈ 45 రోజులు కష్టపడి పనిచేద్దామని పిలుపు నిచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ఈ 45 రోజులు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.ఎవరినీ విమర్శించాల్సిన అవసరం లేదని,మన ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళితే విజయం




మనదేనని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా ప్రతి గడపకు వెళ్ళి..సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపాను గెలిపించాలని కోరుదామని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, నాయకులు నశిన నాగులు,రాజారెడ్డి,శ్రీనివాసులు,ఎంపిపి గురవయ్య, రమేష్, కోదండ రామయ్య, సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి, గోపాల్ యాదవ్, సాయి, ముని, మైనార్టీ నాయకులు మగ్దుం మొహిద్దిన్, అజీజ్ ఖాన్, జహీర్, హాషిం, అహ్మద్ భాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి ఇంట్లో చోరీ..!



**బంగారం దోచుకెళ్లిన దొంగలు**

**జర్నలిస్ట్ కాలనీలో చోటు చేసుకున్న ఘటన**

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓ వార్తా పత్రికలో పనిచేస్తున్న విలేకరి ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి రాజీవ్ నగర్ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో చోటు చేసుకుంది. టూ టౌన్ సీఐ రారాజు కథనం మేరకు.. పాత్రికేయురాలు చాన్ బేగం జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి జర్నలిస్టు కాలనీలోనే ఉన్న తన స్నేహితురాలు ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు చాన్ బేగం ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. బుధవారం ఉదయం నిద్ర లేచి ఇంటికి వచ్చిన చాన్ బేగం తాళాలు పగులగొట్టి ఉండటాన్ని చూసి చోరీ జరిగిందని గ్రహించింది. బీరువాను తెరిచి చూడగా అందులో ఉన్న నాలుగున్నర సవర్ల బంగారాన్ని అపహరించారని తెలుసుకుంది. ఆమె ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు రంగంలోకి దిగి ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. తిరుపతి నుంచి వచ్చిన క్లూస్ టీమ్ కూడా చోరీ జరిగిన ఇంట్లో వేలిముద్రలను సేకరించింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని సీఐ రారాజు తెలిపారు.

# గుండ్లసుబ్బారెడ్డి తోట ప్రాంతంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న యువత, మహిళలు

**మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో నారాయణ యాదవ్ మిత్రబృందం చేరిక**

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నెల్లూరును స్మార్ట్ సిటీ చేస్తాం**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ గుండ్లసుబ్బారెడ్డి తోట ప్రాంతంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో పలువురు యువత, మహిళలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో నారాయణ యాదవ్ మిత్రబృందం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ డాక్టర్ పొంగూరు నారాయణ కండువా కప్పి ఆహ్వానం పలికారు. టీడీపీని బలోపేతం చేస్తూ యువత, మహిళలు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. టీడీపీలో చేరిన వారందరికీ సముచితస్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వైసీపీ అరాచకపాలనను వెళ్లగొట్టేందుకు సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాభివృద్ధి చేస్తామని, నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

**నెల్లూరును స్మార్ట్ సిటీ చేస్తా**



ఈ సందర్భంగా సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అరాచకపాలన చేస్తున్న వైసీపీని ప్రజలే రిజెక్ట్ చేశారన్నారు. డెవలప్‌మెంట్ లేకపోతే రాష్ట్రాభివృద్ధి జరగదని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది విజన్ ఉన్న నేత టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలంతా చూశారని తెలిపారు. నెల్లూరును స్మార్ట్ సిటీ దిశగా తీర్చిదిద్దాలని ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులను చేపడితే వైసీపీ ప్రభుత్వపాలనతో ఆ పథకాన్ని నిరుపయోగంగా మారిపోయారని మండిపడ్డారు. ప్రజాధరణతో రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టబోయే టీడీపీ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరును స్మార్ట్ చేస్తానని భరోసా ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటేసి టీడీపీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# మరణమే శరణ్యం


**పురుగుల మందు తాగి మరణిస్తా**

**మాజీ జడ్పీటీసి సెల్ఫీ వీడియో కలకలం**

**సొంత పార్టీ నేతలే అవహేళన చేస్తున్నారంటూ ఆరోపణ**

**తిరుపతి జిల్లా కేవిబిపురంలో ఘటన**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కేవిబి పురం మాజీ జడ్పీటీసి , వైకాపా సీనియర్ నేత డేవిడ్, పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నట్లు తాను పంపిన సెల్ఫీ వీడియో వైరల్ గా మారింది.సత్యవేడు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి స్థానం ఆశిస్తున్న తనను సొంత పార్టీ నేతలే అసభ్యకరంగా అవహేళన చేస్తున్నారం ఆవేదన



వ్యక్తం చేసిన వైనం.స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకుండా , ముక్కు మొహం తెలియని వారికి సీటు ఇస్తే ప్రజలకు ఏమి ప్రయోజనమంటూ సూటిగా ప్రశ్నిస్తున్న డేవిడ్.తన మరణం తరువాత అయినా మార్పు వస్తుందని , మనస్తాపంతో మాట్లాడుతున్న డేవిడ్, మాటలు శ్రేణుల్లో దిగ్భ్రాంతి వ్యక్తమౌతున్నది.అతని ఆచూకి కోసం గాలిస్తున్న బంధువులుమొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటంతో ఆందోళనలో కుటుంబ సభ్యులు.తన మరణానికి కారణమైన వారి పేర్లు పేపర్ రాస్తున్నానంటూ చెప్పిన డేవిడ్.ఏం జరిగుతుందో అర్థం కాని అయోమయంలో మండల నాయకులు.పోలీసులకు చేరని విషయం. ఏం జరుగుతుందో వేచి చూడక తప్పదని ఆందోళన కర పరిస్థితులు.నియోజకవర్గ వైకాపా శ్రేణుల్లో కలకలం రేపుతున్న డేవిడ్ సెల్ఫీ వీడియో.మరీ పార్టీ పెద్దలు ఏవిధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# మోదీ హామీ ఇచ్చిన చోటు నుంచే పోరాటం..!

**మార్చి 1న తిరుపతిలో ప్రత్యేక హెూదా డిక్లరేషన్**

**రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** బిప్రత్యేక హెూదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నామని, ప్రత్యేక హెూదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారని, మోదీ పదేళ్ళు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. ప్రత్యేక హెూదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదన్నారు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హెూదా.. గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా.. ప్రత్యేక హెూదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరానని ఆమె పేర్కొన్నారు. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హెూదా రాదని ఆమె అన్నారు. ప్రత్యేక హెూదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆమె పేర్కొన్నారు. ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదని, రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హెూదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీట్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదని, ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుందని ఆమె ధ్వజమెత్తారు. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవని ఆమె అన్నారు. ఏపీలో ప్రత్యేక హెూదా ఊసే లేకుండా పోయిందన్నారు. ప్రత్యేక హెూదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు. ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టారని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

ప్రజాప్రశ్న గురువారం 29 ఫిబ్రవరి 2024

# మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించండి




**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలిమండలం తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు సూళ్లూరుపేట నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ తో బుధవారం పరిచయ వేదికను ఏర్పాటు చేశారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అందరిని నెలవల విజయశ్రీ పేరుపేరునా పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఆదరించినట్లే..మంచి మనసుతో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు.తద్వారా ఓజిలి మండలాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,నాయుడుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు విజయభాస్కర్ రెడ్డి,మైలారి రాజశేఖర్ మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు ముస్లిం మైనార్ నాయకులు షేక్ ఖలీల్ తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లాబక్షు కార్తీక్ రాజు, గుంటమడుగు కిషోర్ కుమార్ రాజు సుబ్రహ్మణ్యం రాజు పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు




**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలోని నారా యణ హై స్కూల్ లో బుధవారం సెన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఏజీఎం గురవయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పై ఆసక్తిని పెంచి, వారి ఆలోచనలకు సానపెట్టి, నూతన ఆవిష్కరణలు చేసే దిశగా జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతమ వెలికి తీసే విధంగా ప్రాజెక్టులు ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ షేక్ నూర్ రియాజ్,ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఏ ఓ షేక్ గౌస్ బాషా, కోఆర్డినేటర్లు ప్రిస్కిల్లా, పుష్పలత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ని పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్



**వెంకటగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కలువాయి మండలం,బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు తేజ రెడ్డి అనారోగ్య కారణంగా మరణించారు. ఆ విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ బ్రాహ్మణపల్లి లో వారి నివాసానికి వెళ్లి తేజరెడ్డి భౌతికాయానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.తేజ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తేజ రెడ్డి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు.అనంతరంకలు వాయి మండలం, పెరమకొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకు చెంగయ్య మురళీకృష్ణ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు.ఆ విషయం తెలుసు కున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ ఈ రోజు పెరమకొండ లో వారి స్వగృహం నందు జరుగుతున్న ఉత్తర క్రియలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మురళీకృష్ణకు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మురళీకృష్ణ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.

## తిరుపతి జిల్లా విద్యార్థి విభాగం సెక్రటరీగా మేర్లపాక వెంకటేష్ నియామకం..!!



**నాయుడు పేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కృషితో నాయుడుపేట తుమ్మూరుకు చెందిన యువకుడు,ఉత్సాహవంతడు మేర్లపాక వెంకటేష్ కు తిరుపతి జిల్లా విద్యార్థి విభాగ కమిటీ సెక్రటరీగా అవకాశం కల్పించారు.తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినటువంటి సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యకి,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సూళ్లూరుపేట నియోజకవర్గ నాయ కులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మేర్లపాక వెంకటేష్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## నారాయణ గెలుపునకు కృషి చేస్తాం

- డాక్టర్ నారాయణ, డాక్టర్ సింధూరలకు అభినందనలు
- మర్యాదపూర్వకంగా కలిసిన 43వ డివిజన్ నేతలు నఫ్రుల్లా, గ్లోబల్ వార్చి బాబు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణను నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 43వ డివిజన్ జెండావీధి నాయకులు నఫ్రుల్లా, గ్లోబల్ వార్చి బాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ నారాయణతో పాటు డాక్టర్ సింధూరను కలిసి వారు శాలువాలతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా నఫ్రుల్లా, బాబు మాట్లాడుతూ సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్‌ను అభివృద్ధి ప్రధాత డాక్టర్ పొంగూరు నారాయణకు కేటాయించడం సంతోషంగా ఉందని తెలిపారు. సిటీలో అత్యధిక మెజార్టీతో నారాయణను గెలిపించుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తామని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్



**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** డక్కిలి మండలం,తిమ్మాయపాలెం గ్రామంలో నందా వెంకటసుబ్బయ్య – ఉషారాణి కుమారుడు వివాహం వెంకటగిరి పింజల వీరయ్య కళ్యాణ మండపం లో జరుగుతున్న శుభకార్యంలో –డాక్టర్ మస్తాన్ యాదవ్– ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులు పవన్ %డ% కుమారి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారువారితోపాటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించారు.

ప్రజాప్రశ్న
గురువారం 29 ఫిబ్రవరి 2024

## నూతన వధువును ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్







**వెంకటగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాపూరు మండలం,పంగలి గ్రామం లో కూకటి పెంచలయ్య కుమార్తె వివాహ నలుగు కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పెళ్లికి వచ్చిన అతిథులను ఆప్యాయంగా పలకరించి వారి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితుడు పాల్గొని ఆశీర్వదించారు.

## సూళ్లూరుపేటలో బిజెపి ప్రజాపోరు



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ప్రజాపోరు కార్యక్రమం బుధవారం సూళ్లూరుపేట పట్టణంలోని షార్ సర్కిల్,పాత బస్టాండ్ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రజాపోరు అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్, కో కన్వీనర్ లు బూరగ మనోహర్, మురళి,సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడు నూతలపాటి శ్రీనివాసులు,సీనియర్ నాయకులు కోటయ్య గౌడ్,సుధాకర్,అశోక్ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 2019 తరువాత ఏం జరిగిందో ...మాకు తెలుసు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని 49, 16వ డివిజన్లలో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏమి చేయలేదో కూడా ఆయన వారికి వివరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎక్కడకెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు మీరు చేసిన డెవలప్ మెంట్ మాకు తెలుసు...ఈ సారి ఖచ్చితంగా మీకే ఓట్లు వేస్తామని ప్రజలు చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2019 తరువాత ఏం జరిగిందో మాకు తెలుసునని...కానీ 2024లో అలాంటి తప్పుని మళ్లీ చేయమని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీకే ఓట్లు వేసి...మిమ్మల్ని భారీ మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని చెబుతుండడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఏ ఇంటికెళ్లినా ప్రతీ ఒక్కరూ టిడ్కో కావాలని అడుగుతున్నారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ చేయడమే...మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...రాగానే స్కిల్ డెవలప్‌మెంట్ చేసి...అందరూ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు.

# మీ ఆశీర్వాదమే.. నాకు కొండంత అండ

**వెంకటగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి 'నేను పేదింటి బిడ్డను... మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దీవెనలతో నిరంతరం ప్రజాసేవే ధ్యేయంగా వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మీ బిడ్డగా, మీ అన్న గా, మీ బిడ్డగా.. మీ తమ్ముడిగా, మీ కుటుంబంలో ఒక్కడిగా మీ ఆశీర్వాదం కోసం వస్తున్నా...అంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి , తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ పేర్కొన్నారు. సైకో పాలనలో నలిగిపోతున్న సకల జనుల సమస్యలను వినిపించే గొంతుకనవుతాను. మీ అందరి కోసం వస్తున్న నన్ను ఆశీర్వదించి, ఆదరించండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలతో విద్య, వైద్య ఆరోగ్య వ్యవస్థలు అస్తవ్యస్తమయ్యాయని, అరాచక ప్రభుత్వంతో పోరాడేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి వారి ముందుకు వస్తున్నానని తెలిపారు. 'మీ సమస్యల పరిష్కారానికి, అరాచక సర్కారుతో పోరాడటానికి సారథిగా వస్తున్నాను. యువతకు భవితను అవుతాను. అభివృద్ధికి వారధిగా నిలుస్తాను. రైతన్నను రాజుగా చూసుకొనేవరకూ విశ్రమించను. ఆడబిడ్డలకు సోదరుడిగా రక్షణ అవుతాను. అవ్వాతాతలకు మనవడినై బాగోగులు చూస్తాను. మీరే ఒక దళమై... బలమై నా నా వెంట ఉండి నడిపించండి' అని వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన కోరారు.

– టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ
రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని మెజార్టీతో గెలిపించుకుంటామని వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కుంటామని వారు తెలిపారు..రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమ య్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్ధ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు.

### 'మీ ఆశీర్వాదమే నాకు కొండంత అండ.

'మీ ఆశీర్వాదమే నాకు కొండంత అండ. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరి దీవెనలతో వెంకటగిరి నియోజకవర్గంలో పసుపు జెండానే ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున సంపూర్ణ మద్దతు పలకడం అద్భుతమైన అనుభూతినిస్తోందన్నారు.

### ప్రచారంలో బుల్లెట్ల దూసుకుపోతున్న మస్తాన్ యాదవ్

వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులకు అందనంతగా బుల్లెట్ల దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ పల్లె ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ కష్టంలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందజేస్తూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు,తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఏ విధంగా లబ్ధిపొందిందీ వివరిస్తున్నా ప్రచారంలో బుల్లెట్ల దూసుకుపోతున్నారు. వెంకటగిరి నియోజకవర్గం లోని ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఆయనకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా పాల్గొని విజయవంతం చేస్తున్నారు. కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఉత్సాహంగా పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు.

# పార్టీకి ద్రోహం చేశావు ప్రజలే బుద్ధి చెబుతారు

- పాశిం పై మండిపడ్డ మేరీగ మురళి
- రాజకీయ జన్మనిచ్చిన వైసిపి పార్టీకి ద్రోహం చేశావు
- విమర్శలకు సమాధానం దాటవేస్తున్నావెందుకు??
- నాన్ లోకల్ లీడర్స్ కనుసన్నల్లో గూడూరు టీడీపీ
- స్వార్థ ప్రయోజనాల కోసం సైకిల్ ఎక్కి
- గూడూరు ను తాకట్టు పెట్టారు.....
- నమ్మకానికే గూడూరు ప్రజల పట్టం.
- తెదేపా అభ్యర్థి సునీల్ పై వైకాపా అభ్యర్థి మురళీ ఫైర్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తల్లి లాంటి వైసిపి పార్టీకి తోద్రోహం చేశావు . రానున్న ఎన్నికల్లో వదిలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పై ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మండిపడ్డారు. టీడీపీ అభ్యర్థి సునీల్ కుమార్ మాటకు ముందు లోకల్, నాన్ లోకల్ పదాలు ఉచ్చరిస్తున్నారని మీ పెద్ద బాస్ కి, చిన్న బాస్ కి లేని లోకల్ నా విషయంలో ఎందుకు అని వైకాపా అభ్యర్థి మేరిగ మురళీ అన్నారు. గూడూరు లోని సనత్ నగర్ లో ఉన్న తన నివాసంలో వైకాపా బూత్ స్థాయి లో ఎన్నికలకు సిద్ధం సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, శాసన మండలి విప్, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సునీల్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తల్లికి, తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసిన వారు శాపగ్రస్తులే అన్నారు. వైసిపి అవకాశం ఇస్తే స్వార్థ ప్రయోజనాల కోసం సైకిల్ ఎక్కారని దుయ్యబట్టారు. ఏ పార్టీ నుంచి గెలిచావు అంటే టిడిపి నుంచి అని చెప్పగలవా....? అని ప్రశ్నించారు. దేశాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీకి తాకట్టు పెట్టినట్లు గూడూరు పరిస్థితి తెచ్చారన్నారు. లోకల్ నేతలు. నల్లపురెడ్లు ఇతర ప్రాంత నేతలకు కొమ్ము కాసే పరిస్థితి అన్నారు. మీ వెనుక గన్ మాన్ డ్రెస్ కోడ్ లో ఉన్న ప్రైవేట్ సిబ్బందిది కూడా నాన్ లోకల్ అన్నారు. ముందు ఒక మాట, వెనుక ఒక మాట లేదు, గూడూరు లోనే ఉంటా అని ఉద్ఘాటించారు. నెల్లూరులో రాజకీయ బంగ్లా కట్టింది ఎవరు అందరికీ తెలుసు అని, మాజీ ఎమ్మెల్యే పాశం పై వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీ మండిపడ్డారు. మాటకు ముందు లోకల్ నాన్ లోకల్ పదాలు బాగా ఉచ్చరిస్తున్నారన్నారు. మీ పెద్ద బాస్, చిన్న బాస్ కు లేని లోకల్ నా విషయంలో ఎందుకు తీసుకొస్తున్నారు అని మేరిగ మురళీధర్ అన్నారు. గుణం ఉండాలి కానీ నాన్ లోకల్ వాళ్లను కూడా గూడూరు నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. దివంగత నేతలు పత్రా ప్రకాశరావు, బల్లి దుర్గాప్రసాదరావు నాన్ లోకల్ నేతలేని గుర్తు చేశారు, తల్లికి, తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులు ఎవరైనా శాపగ్రస్తులని తాను ఘాడంగా నమ్ముతానని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే, స్వార్థ ప్రయోజనాల కోసం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీలోకి వెళ్లినట్లు ఆరోపించారు. ఏ పార్టీ నుంచి గెలిచావు అంటే టిడిపి నుంచి అని చెప్పగలరా అని ప్రశ్నించారు.దేశాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీకి తాకట్టు పెట్టినట్లు గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇతర ప్రాంత నేతల కనుసనల్లో నడుస్తుందని ఎద్దేవా చేశారు. గాడ్ ఫాదర్ అని చెప్పుకునే నల్లపురెడ్డి ఆశీస్సులు తీసుకున్నారని, ప్రస్తుతం అదే గాడ్ ఫాదర్ పేరు ఇతర ప్రాంత వ్యక్తులకు తగిలించేసారని సెటైర్లు విసిరారు. చివరికి మీ వెనుక గన్మెన్ డ్రెస్ కోడ్ లో ఉన్న ప్రైవేటు సిబ్బంది కూడా నాన్ లోకల్, ఆ స్థానానికి లోకల్ వారు దొరకలేదా అని ప్రశ్నించారు. ముందు ఒక మాట, వెనుక ఒక మాట తన వద్ద ఉండవని, రాజకీయ జీవితం కొనసాగిస్తున్న గూడూరును విడిచి పెట్టేది లేదని స్పష్టం చేశారు. గూడూరు లోనే సొంత నివాసం ఏర్పాటు చేసుకుంటానని చెప్పారు. నెల్లూరులో రాజకీయ బంగ్లా నిర్మించుకుని మురికివాడలో ఉంటా అంటూ రాజకీయం చేయడం తనకు తెలియదన్నారు. 2029లో రిజర్వేషన్లు మార్పు ఉంటాయని, అప్పుడు వేరే చోట నుంచి పోటీ చేసేందుకు మీరు కూడా వెళితే అక్కడ నాన్ లోకల్ అవుతారన్న విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. నాది రాపూరు అని, ఎక్కడ పుట్టాను స్పష్టం చేశానని గతంలో మీ మీ సొంత ఊరు, పెద్దలు పుట్టిన ఊరు ఎక్కడ అని మీడియా ద్వారా ప్రశ్నిస్తే ఇప్పటివరకు సమాధానం లేదని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, లో గూడూరు నియోజకవర్గ ప్రజలు మంచితనానికి, నమ్మకత్వానికి పట్టంకడతారని స్పష్టం చేశారు.

# అడుగడుగునా అవమానాలే.. ఇక పార్టీలో కోనసాగలేను



- వైసీపీ నాయుడుపేట అధ్యక్షుడు 786 రఫీ
- వైసీపీలో అడుగడుగునా అవమానాలే..
- ఇక వైసీపీకీ గుడ్ బై...
- పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా...
- ఇక పార్టీలో కోనసాగలేను...
- రాజీనామా లేఖ అధిష్టానానికి పంపుతున్నా..
- భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తా....
- 786 రఫీ
- టీడీపీ నుంచి వచ్చిన వారిదే పెత్తనం
- ప్రజలకు మంచి చేయాలన్నా అడ్డుకున్నారు
- పదవుల కోసం పాకులాడలా .. ప్రజల పక్షంగానే నిలిచా
- ఈ అవమానాలు చాలు.. పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- వైసీపీ నాయుడుపేట అధ్యక్షుడు 786 రఫీ



**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైసిపి పార్టీ పుట్టినప్పటినుంచి పార్టీలో ఉన్నాము. ఏనాడూ పదవుల కోసం ప్రాకులాడలేదు కానీ కనీసం గౌరవమర్యాదలు కూడా లభించలేదు. అడుగడుగునా అవమానాలే భరించాము.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకున్న తొలినాళల్లో నాయుడుపేట మున్సిపాలిటీలో ఆ పార్టీ జెండా పట్టుకుని ఇల్లిల్లూ తిరిగా .. పార్టీ కోసం సైనికుడిలా పనిచేశా.. కుటుంబ సభ్యులకు దూరమై వ్యాపారాలు వదిలేసి పార్టీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశా.. పార్టీని నెత్తిన పెట్టుకుని చూసుకున్నా.. ఇంత చేస్తే తెలుగుదేశం నుండి వైసీపీలోకి చేరినవారికి పెత్తనం ఇచ్చి కాళ్లతో తన్నారు.. అడుగడుగునా అవమానాల పాలు చేశారు.. ప్రజల కోసం మంచి చేద్దామనుకుంటే ఆ పనులు కూడా జరగకుండా అడ్డుకున్నారు.. ఇప్పటి వరకు పడ్డ అవమానాలు చాలు..పార్టీని భుజాన పెట్టుకుని మోసిన రోజుల్లో అధికారం లేకపోవడం వల్ల ఏ ఒక్కరు పార్టీ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. తెలుగుదేశంపార్టీలో అధికారం అనుభవించి ఆ తర్వాత వైసీపీ పంచన చేరిన వారు ఇక్కడ కూడా అధికారం అనుభవిస్తూ పెత్తనం చెలాయించడాన్ని అందరూ చూస్తున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కనీసం ఏ నాడు గౌరవం దక్కలేదన్నారు. అడుగడుగునా అనేక రకాలుగా అవమానాలకు గురిచేశారని అయినా భరించానన్నారు. పార్టీలో ఏ రోజు పదవుల కోసం పాకులాడకపోయినా పార్టీలోని పెద్దలే ఆ పదవి ఇస్తాం.. ఈ పదవి ఇస్తాం అని ఊరించి వాటిని కూడా నిలబెట్టుకోలేదన్నారు. అయినా ప్రజల పక్షంగా నిలబడాలి, ప్రజల కోసమే పోరాటం చేయాలని పనిచేస్తూ వచ్చానన్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన సందర్భంలో తాను లక్షల రూపాయలు ఖర్చు చేశానన్నారు. అధికారం వచ్చిందని ఆ డబ్బులు తాను సంపాదించాలని కోరుకోలేదన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని.నమ్మి ఓట్లు వేసిన ప్రజల ఓట్ల సమస్యలను పరిష్కరించాలని చెబితే కూడా వినిపించుకోలేదన్నారు. ఇటీవల కాలంలో నాయుడుపేటలో నలభై ఏళ్లుగా చిరువ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న నక్కలోళ్లను నిర్దాక్షణ్యంగా అక్కడి నుంచి తన్ని తరిమేశారన్నారు. పొగగొట్టం కాలనీలో పేదవారు ఇళ్లు నిర్మించుకుంటే వారికి విద్యుత్ సర్వీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ముస్లింలకు అవసరమైన ఈద్గా స్థలం కోసం, హిందూవులకు అవసరమైన అయ్యప్పస్వామి దేవాలయానికి స్థల కేటాయింపు చేయాలని సీఎం జగన్మోహన్రెడ్డిని వేడుకున్నానన్నారు. వాటిని కూడా అడ్డుకుని ప్రజలకు అన్యాయం చేశారన్నారు. ప్రజల పక్షంగా నిలబడి పోరాటం చేసే క్రమంలో తాను మంచి చేస్తున్నా ఆ మంచి పనులను కూడా అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అందుకే ఇలాంటి పార్టీలో ఉండడం కన్నా పార్టీకి, సభ్యత్వానికి రాజీనామ చేసి ప్రజల పక్షంగా నిలబడాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగానే వైసీపీని వీడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు తన వెంట ఉండి కష్టపడి పనిచేసిన ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఉన్నారని వారందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయాన్ని వెల్లడిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఆయన వెంట న్యాయవాది పసల చెంగయ్య, ముస్లీం మతపెద్దలు, యువత ఉన్నారు.